[2010] 1 S.C.R. 869

అబ్బాస్ అహ్మద్ చౌదరి

వర్సెస్

అస్సాం రాష్ట్రం

(క్రిమినల్ అప్పీల్ నెం.951/2004)

నవంబర్ 25, 2009

[హర్జిత్ సింగ్ బేడి మరియు జె.ఎం. పంచల్, న్యాయమూర్తులు]

*శిక్షాస్మృతి, 1860:*

*సెక్షన్లు 376/34 మరియు 336/34 – ఫిర్యాదు చేసిన స్త్రీ యొక్క సాక్ష్యము – ముగ్గురు ముద్దాయిలలో, ఒకరు పారిపోవుట చేత, ఇద్దరు దోషులుగా నిర్ధారింపబడి శిక్షింపబడినారు – దోషులుగా నిర్ణయింపబడిన వారి అప్పీలును ఉన్నత న్యాయస్థానము కొట్టివేసింది – **నిర్ణయము:** మానభంగము కేసు నందు, ఫిర్యాదు చేసిన స్త్రీ యొక్క వాంగ్మూలమును ప్రథమముగా పరిశీలించవలసి వున్నప్పటికీ, అదే సమయము నందు అభియోగము చేసిన వారు తమ యొక్క కేసును సందేహాతీతంగా రుజువు చేయవలెనన్న విశాల సూత్రము మానభంగము కేసుల యందు కూడా సమానంగా వర్తిస్తుంది మరియు ఫిర్యాదు చేసిన స్త్రీ ఎల్లప్పుడు నిజమైన కథనాన్నే చెప్తుతుందని నమ్మలేము – ఫిర్యాదు చేసిన స్త్రీ, తన యొక్క ముందరి వాంగ్మూలము నందు మానభంగము మరియు బలవంతంగా ఎత్తుకొని పోవు నేరములను అప్పీలుదారులలో ఒకరికి ఆపాదించలేము – అందువలన, ఈ వ్యత్యాసముల దృష్ట్యా వారి యొక్క ప్రమేయమును గురించి సందేహము ఏర్పడింది – అందువలన అతడు విడుదల చేయబడినాడు – వేరొక అప్పీలుదారు గురుంచి, ఫిర్యాదు చేసిన స్త్రీ మరియు ఇతర సాక్షుల యొక్క వాంగ్మూలములు స్పష్టంగా వున్నవి – ఫిర్యాదుదారు ఈ ముద్దాయి తనను బలవంతముగా ఎత్తుకొని పోయి మానభంగము చేసినాడని స్పష్టంగా చెప్పింది – అందువలన, అతని అప్పీలు కొట్టివేయబడింది – సాక్ష్యము.*

క్రిమినల్ అప్పీలు అధికార పరిధి: క్రిమినల్ అప్పీలు నెం.951/2004.

గౌహతి ఉన్నత న్యాయస్థాము తన క్రిమినల్ అప్పీలు నెం.199/2003 నందు 26.3.2004 నాడు వెలువరించబడి తీర్పు మరియు ఉత్తర్వుల నుండి దీనితో పాటు Crl.A.No.477/2005 కూడా.

శకీల్ అహ్మద్, సూర్య కాంత్ మరియు Ng.Jr.లువాంగ్ (కార్పొరే న్యాయ సమూహము), కక్షిదారుల తరపున.

న్యాయస్థానముచే ఈ దిగువ ఉత్తర్వులు ప్రకటించబడినవి.

## ఉత్తర్వు

1. ప్రత్యేక అనుమతి ద్వారా, గౌహతి ఉన్నత న్యాయస్థానము మార్చి 26, 2004 న ఇద్దరు అప్పీలుదారులు 376/34 మరియు 336/34 IPC ప్రకారము దోష నిర్ధారణ చేయబడి, వివిధ రకములైన కాల వ్యవధులకు జైలు శిక్ష మరియు జరిమానా విధించబడింది.

2. కేసు యొక్క వాస్తవాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:-

2.1. 15 సెప్టెంబర్, 1997 నాడు రాత్రి 8.00 గంటలకు ముద్దాయిలు - అప్పీలుదారులు – Md. మీజాజుల్ హక్ మరియు అబ్బాస్ అహ్మద్ చౌదరి మరియు రంజు దాస్ (పారిపోయినవాడు) ఫిర్యాదుదారిని ఆమె నోరు మూసి, మారుతి వాహనము నందు జలాల్పూర్ టీ ఎస్టేట్ తీసుకొని వెళ్ళినారు. పై ముగ్గురు చేత ఆమె మానభంగము చేయబడింది, అలా ఉండగా పారిపోయిన వ్యక్తి అమె నుండి 40 రూపాయలు తీసుకున్నాడు. ఉదయము 10.30 గంటలకు, PW-7, సఫరుద్దీన్, బాధితురాలి మేనమామ చేత FIR దాఖలు చేయబడి ఒక కేసు నమోదు చేయబడింది. దర్యాప్తు అనంతరము, అప్పీలుదారులు పైన తెలుపబడిన నేరములతో నిందారోపణ చేయబడి, వారు వాటిని నిరాకరించుట చేత, వారు విచారణకు తేబడినారు. విచారణ న్యాయస్థానము PW-6, ఫిర్యాదు యొక్క; PW-8 యొక్క వైద్య వాంగ్మూలము; మరియు PW-5 - రక్షక భటుడు రంజిత్ దత్త, అప్పీలుదారులను మరియు ఫిర్యాదుదారిని 15 సెప్టెంబర్, 1997 సాయంత్రము పట్టుకొని వారిని పోలీసు స్టేషన్ కు తీసుకొని వెళ్ళినారు మరియు దర్యాప్తు అధికారి అయిన ధీరేష్ చందా నాథ్ - PW-9 యొక్క వాంగ్మూలములను నమ్మి, పై విధముగా అప్పీలుదారులను దోషులుగా నిర్ధారించినాడు. ఫిర్యాదుదా , తన యొక్క వైద్య పరీక్ష 17.9.1997 నాటికి, 13 నుండి 15 సంవత్సరముల మధ్య వయసు కలిగి ఉంటుందన్న, PW-8 - డా. హోమేశ్వర్ శర్మ గారి సాక్ష్యము,

ఫిర్యాదుదారిని 16 సంవత్సరముల వయసు కలిగినదన్న విషయాన్ని, తిరస్కరించిందని అప్పీలుదారుల తరపున లేవనెత్తిన వాదన. ఇచ్చట, మానభంగము చేయబడిందని చెప్పుటకు, వైద్య పరీక్ష ఇటీవలి సంభోగానికి సంబంధించిన ఎలాంటి ఆనవాలు వెల్లడించలేదని, అందువలన మానభంగము జరిగిందన్న నిందను త్రోసిపుచ్చబడి, వైద్య పరీక్ష 48 గంటల అనంతరము జరుపబడినందు వలన మానభంగము గుర్తులు, కాలాతీతము వల్ల మాయమయినాయని అదనంగా నివేదించినారు. తదనంతరము ఈ విషయాన్ని రెండు అప్పీళ్ళ ద్వారా ఉన్నత న్యాయస్థానమునకు తీసుకువెళ్ళినారు. పైన తెలిపిన విధంగా అప్పిళ్ళు కూడా కొట్టివేయబడినవి. ఈ పరిస్థితిలో, ఈ విషయము మా ముందు వుంచబడింది.

3. మేము, శ్రీ షకీర్ అహ్మద్ గారి న్యాయవాది-శ్రీ అబ్బాస్ అహమద్ చౌదరి మరియు, తోటి ముద్దాయి – శ్రీ మీజాజుల్ హక్ తరపున శ్రీ సూర్య కాంత్ అమికుస్ క్యూరీగా, వారి వాదనలను అలకించినాము. ఫిర్యాదుదారిని – PW-6; రక్షక భటుడు – PW-5 మరియు దర్యాప్తు అధికారి – PW-9 యొక్క వాంగ్మూలములు, ఎండి. మీజాజుల్ హక్ యొక్క హాజరు గురుంచినంత వరకు చాలా స్పష్టంగా వున్నాయి. 17 సెప్టెంబర్, 1997 నాడు న్యాయాధిపతి సెక్షన్ 164 CrPC ప్రకారము ఫిరా వాంగ్మూలము నమోదు చేసినప్పుడు, ఆమె, తాను ఎండి. మీజాజుల్ హక్ మరియు పారిపోయిన ముద్దాయి-రంజు దాస్ చేత బలవంతముగా అపహరింపబడి మానభంగము చేయబడిందని మరియు వారు జలాల్పూర్ టీ ఎస్టేట్ నుండి వారి గ్రామమునకు తిరిగి వచ్చునప్పుడు అబ్బాస్ చౌదరి వారిని కలిసిన దాని గురించి మరియు రెండవసారి మిగతా ఇద్దరు తనను మానభంగము చేయుచున్నప్పుడు, అతను తన చేయి మాత్రము పట్టుకున్నాడని చెప్పింది.

4. శ్రీ సూర్యకాంత్ గారి వాదన ఏమంటే ఫిర్యాదుదారిని తన యొక్క కథనాన్ని ప్రతిసారి మార్చిందని మరియు న్యాయస్థానములో చేసిన వాంగ్మూలము, ఏదైతే తన సత్యతను అబద్ధము చేస్తుందో దానిని ఆమోదించరాదని, ఎందుకంటే మీజాజుల్ హక్ – అప్పీలుదారు సంబంధించినంత వరకు, అతను మరియు రంజు దాస్ తో కలిసి తనను మానభంగము చేసినాడని చెప్పింది. సమానంగా, ఈ సంఘటన జరిగినప్పుడు 13 – 15 సంవత్సరాల వయసు కలిగి, ఆమె యొక్క సమ్మతి, ఏదేని, పరిస్థితుల దృష్ట్యా, భావించవచ్చును అని, మా యొక్క అభిప్రాయము నందు అర్థరహితమవుతుంది.

5. అయినప్పటికి మా అభిప్రాయము నందు అబ్బాస్ అహ్మద్ చౌదరి యొక్క ప్రమేయము అనిశ్చయమైనది. ప్రథమంగా, 17 సెప్టెంబర్ 1977 నాడు నమోదు చేసిన ఫిర్యాదుదారిని

వాంగ్మూలము నందు, తాను అబ్బాస్ అహ్మద్ చౌదరిపై మానభంగము గూర్చి ఆరోపించలేదు. అలాగే, ఆమె తనను జలాల్పూర్ టి ఎస్టేట్ కు బలవంతముగా ఎత్తుకుపోయిన వారిలో, అతను ఒకడు కాదని, మరియు, ఎప్పుడైతే తాను, మీజాజుల్ హక్ మరియు రంజు దాస్ తో గ్రామానికి తిరిగి వస్తుండగా, అతను వారితో, దారిలో ఎక్కడో కలిసి డని, కానీ, అయినప్పటికి అతను తనను మానభంగము చేయలేదని స్పష్టంగా చెప్పింది. న్యాయస్థానము నందు ఇచ్చిన వాంగ్మూలములో ఆమె మానభంగాన్ని అహ్మద్ చౌదరికి కూడా ఆపాదించింది అన్న మాట వాస్తవము, కానీ పైన చూపబడిన వ్యత్యాసము దృష్ట్యా, అతని యొక్క ప్రమేయము గురించి కొంత అనుమానమును సృష్టిస్తుంది. అహ్మద్ చౌదరిని, పట్టుకొనిన అనంతరము, అతనిని PW–5, రంజిత్ దత్త, రక్షక భటుడు, అతనిని పోలీసు స్టేషన్ కు తీసుకొని వెళ్ళినట్లైతే, మానభంగమునకు సంబంధించి కొంత బలము చేకూరేది. కానీ, ఆ రక్షక భటుడు అప్పీలుదారులలో ఇద్దరు – రంజు దాస్ మరియు ఎండి. మీజాజుల్ హక్, ఫిర్యాదుదారినితో సహ, అబ్బాస్ అహ్మద్ చౌదరి, వారిని పోలీసు స్టేషన్ కు తెచ్చు దారిలో పారిపోయినందు వలన, వారిని పోలీసు స్టేషనుకు తెచ్చినము అని, చెప్పిన వాంగ్మూలము దర్యాప్తు అధికారితో బలపరచబడింది. ఫలితంగా, అబ్బాస్ అహ్మద్ చౌదరి, బహుశా, ఎప్పుడైతే ఫిర్యాదుదారిని మరియు ఇద్దరు అప్పీలుదారులు, రక్షభటుడు, రంజిత్ దత్త చేత బంధించబడినప్పుడు, అతను కారులో లేదని ఊహించవచ్చును. అందువలన, ఇందులో అబ్బాస్ అహ్మద్ చౌదరి యొక్క ప్రమేయము అనుమానాస్పదమైనదని మా అభిప్రాయము. మానభంగము కేసు నందు, ఫిర్యాదు చేసిన స్త్రీ యొక్క వాంగ్మూలమును ప్రథమముగా పరిశీలించవలసి వున్నప్పటికి, అదే సమయము నందు అభియోగము చేసిన వారు తమ యొక్క కేసును సందేహాతీతంగా రుజువు చేయవలెనన్న విశాల సూత్రము మానభంగము కేసుల యందు కూడా సమానంగా వర్తిస్తుంది మరియు ఫిర్యాదు చేసిన స్త్రీ ఎల్లప్పుడు నిజమైన కథనాన్నే చెప్తుతుందని నమ్మలేము అన్న విషయము మాకు తెలుసును.

6. అబ్బాస్ అహ్మద్ చౌదరి యొక్క అప్పీలు అనుమతించబడింది. మేము అతని విడుదలకు ఉత్తర్వు జారీ చేయుచున్నా . మీజాజుల్ హక్ యొక్క అప్పీలు కొట్టివేయబడింది.

అప్పీళ్ళు పరిష్కరింపబడినవి.

అనువాదము చేయబడిన ఆంగ్ల పుటలు: 4

సంబంధిత తెలుగు పుటలు: 6

అనువాదకుడు: BVS